GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 24-12-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# సస్పెన్షన్ల తర్వాత బిఆర్ఎస్ క్రమశిక్షణ పునరుద్ధరణ యత్నం

## మేటిచందాపురంలో కొత్త కమిటీతో రాజకీయ ప్రక్షాళన

**మర్రిగూడ మండలం ఇందుర్తి మేటిచందాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన తాజా పరిణామాలు, గ్రామస్థాయి రాజకీయాల్లో కీలక మలుపుగా మారాయి. మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామశాఖ కన్వీనర్‌గా ఎన్నిక నిర్వహించి, సిలివేరు రమేష్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేయడం ద్వారా పార్టీ ఒక స్పష్టమైన రాజకీయ సంకేతాన్ని పంపినట్టుగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.**

**మర్రిగూడ, క్రైమ్ మిర్రర్ :**

ఇటీవల బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించారన్న ఆరోపణలతో గ్రామశాఖ అధ్యక్షుడు అయితగోని అశోక్ గౌడ్, చెరుకు లింగం గౌడ్ లను సస్పెండ్ చేయడం పార్టీ అంతర్గత రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ సస్పెన్షన్లతో గ్రామశాఖలో ఏర్పడిన ఖాళీని వెంటనే భర్తీ చేయడం ద్వారా, పార్టీ క్రమశిక్షణకు ఎంత ప్రాధాన్యం ఇస్తుందో అధిష్ఠానం స్పష్టం చేసినట్టుగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా గ్రామస్థాయిలో పార్టీ లైన్ దాటితే ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో చూపించడమే

2లో



# శివన్నగూడలో పాలన దిశ మారుతోందా

**శివన్నగూడ గ్రామంలో సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే రాపోలు యాదగిరి నేత తీసుకుంటున్న చర్యలు గ్రామ పాలనలో స్పష్టమైన మార్పును సూచిస్తున్నాయి. ముఖ్యంగా గ్రామంలోని బొడ్రాయి సమీపంలో ఏర్పడిన నీటి సమస్యపై ఆయన చూపిన తక్షణ స్పందన స్థానిక పాలనలో అరుదుగా కనిపించే దృక్పథంగా గ్రామస్తులు భావిస్తున్నారు.**

## తక్షణ చర్యలతో సర్పంచ్ రాపోలు యాదగిరి నేత పాలనపై విశ్లేషణ

**క్రైమ్ మిర్రర్, మర్రిగూడ :**

సాధారణంగా గ్రామస్థాయిలో సమస్యలు నెలల తరబడి పెండింగ్‌లో ఉండటం పరిపాటిగా మారిన ఈ రోజుల్లో, సమాచారం అందగాన



2లో

# ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బిక్కసాని స్వరూప

**ఖమ్మం డిసెంబర్23 (క్రైమ్ మిర్రర్):** ఏఐసిసి కార్యదర్శి విశ్వనాథ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా వైస్ ప్రెసిడెంట్ బిక్కసాని స్వరూప గారు,మరియు కలకోట వెంకటరమణ గారు



# సస్పెన్షన్ల తర్వాత బిఆర్ఎస్‌లో క్రమశిక్షణ పునరుద్ధరణ యత్నం..



ఈ చర్యల వెనుక ఉన్న ఉద్దేశమని విశ్లేషణ వినిపిస్తుంది. కొత్త తాత్కాలిక కమిటీ ఏర్పాటు, సిలివేరు రమేష్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేయడం ద్వారా, గ్రామంలో బిఆర్ఎస్‌ను మళ్లీ సంఘటితం చేయాలన్న ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తోందని పార్టీ నేతలు చెబుతున్నారు. ఇటీవల చోటుచేసుకున్న అంతర్గత విభేదాలు, వర్గపోరును పక్కనపెట్టి, పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగాలన్న సందేశాన్ని ఈ సమావేశం ఇచ్చిందని అభిప్రాయం వ్యక్తమవుతోంది. గ్రామస్థాయిలో పార్టీ ఐక్యతను పునరుద్ధరించడమే లక్ష్యంగా జరిగిన ఈ సమావేశంలో నామపూర్ మాజీ ఎంపీటీసీ సరిత నగేష్, బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఏరుకొండ అబ్బయ్య, ఐతగోని యాదగిరి, అనంతల వెంకటేష్, ఐతగోని గణేష్, ఏరుకొండ లింగస్వామి, లపంగి బిక్షం, ఐతగోని రఘు పాల్గొన్నారు. అలాగే వార్డుద సభ్యులు గల్లి నర్సింహా, లపంగి సాయి, చేపూరి ఫావని, దొడ్డి యాదగిరి, ఏరుకొండ రామచంద్రం, మౌలాలి, హుసన్, చేపూరి సైదులు, స్వామి, మానుపాటి అంజయ్య, ఊరుపక్క శంకర్, గిరి యాదయ్య తదితర పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సీనియర్ నేతలు, కార్యకర్తలు పాల్గొనడం ద్వారా పార్టీకి ఇంకా బలమైన కేడర్ ఉందన్న విషయాన్ని చూపించే ప్రయత్నం జరిగిందన్న వ్యాఖ్యలు కూడా వినిపిస్తున్నాయి. మొత్తంగా చూస్తే, ఇందుర్తి మేటిచందాపురం గ్రామశాఖలో జరిగిన ఈ మార్పులు కేవలం ఒక కమిటీ ఎన్నికగా మాత్రమే కాకుండా, బిఆర్ఎస్‌లో క్రమశిక్షణ, విధేయత, అధిష్ఠాన నిర్ణయాల ప్రాధాన్యాన్ని పునరుద్ఘాటించే రాజకీయ చర్యగా భావించాల్సి ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నారు. గ్రామస్థాయి నుంచే పార్టీని కట్టుదిట్టంగా నడిపించాలన్న ఉద్దేశంతో తీసుకున్న ఈ నిర్ణయాలు రానున్న రోజుల్లో నియోజకవర్గ రాజకీయాలపై ప్రభావం చూపుతాయా లేదా అన్నది వేచి చూడాల్సిన అంశంగా మారింది.

# శివన్నగూడలో పాలనా దిశ మారుతోందా?



సంఘటనా స్థలానికి స్వయంగా చేరుకొని పాడైన మోటార్‌ను ట్రాక్టర్ సహాయంతో బయటకు తీయించి మరమ్మతులకు ఆదేశించడం ద్వారా సర్పంచ్ పరిపాలనా చురుకుదనాన్ని ప్రదర్శించారు. ఇది కేవలం ఒక సమస్య పరిష్కారం కాకుండా, పాలనలో జవాబుదారితనానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ఇక మరోవైపు, గ్రామంలోని ఒకటో వార్డులో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను ఉదయం మార్నింగ్ వాక్ సందర్భంగా పరిశీలించడం కూడా ప్రజలతో నేరుగా మమేకమయ్యే పాలనకు సంకేతంగా విశ్లేషకులు భావిస్తున్నారు. సమస్యలను కార్యాలయాల్లో కూర్చుని కాకుండా, ప్రజల మధ్యకు వెళ్లి గమనించడం ద్వారా ప్రజాప్రతినిధి బాధ్యతను సర్పంచ్ గుర్తు చేస్తున్నారని గ్రామస్థుల అభిప్రాయం. గత పాలకుల కాలంలో అభివృద్ధి పనులు నెమ్మదిగా సాగినట్లుగా గ్రామంలో చర్చ జరుగుతున్న తరుణంలో, ప్రస్తుతం తీసుకుంటున్న వేగవంతమైన నిర్ణయాలు గ్రామాభివృద్ధికి కొత్త దిశను నిర్దేశించే అవకాశాలు ఉన్నాయని స్థానికులు అంటున్నారు. అయితే ఈ ప్రారంభ ఉత్సాహం నిరంతరంగా కొనసాగితేనే అభివృద్ధి ఫలాలు పూర్తిస్థాయిలో కనిపిస్తాయని కొందరు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా చూస్తే, రాపోలు యాదగిరి నేత పాలన ప్రారంభ దశలోనే సమస్యలపై ప్రత్యక్షంగా స్పందించడం, అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకోవడం శివన్నగూడ గ్రామానికి ఆశాజనక సంకేతంగా మారింది. ఈ విధమైన పాలనా విధానం కొనసాగితే గ్రామం మౌలిక వసతుల పరంగా గణనీయమైన మార్పును చూడవచ్చని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



## స్వర్గీయ శ్రీ పి. వి. నర్సింహారావు గారి వర్ధంతి కార్యక్రమం లో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం డిసెంబర్ 23 (క్రైమ్ మిర్రర్):** బహుభాషావేత్త, తెలుగువారి కోహినూరు, భారత ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారతదేశ మాజీ ప్రధాని అయినటువంటి స్వర్గీయ శ్రీ పి.వి.నరసింహారావు గారి 21వ వర్ధంతి కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో పి.వి.నరసింహారావు గారి చిత్ర పటానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ నూతి సత్యనారాయణ గౌడ్ గారు మరియు ఎక్స్. ఎంపీ ఏఐసీసీ సెక్రటరీ,తెలంగాణ ఇంచార్జ్ శ్రీ పి.విశ్వనాథన్ గారు పార్టీ శ్రేణులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులార్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పువ్వాళ దుర్గ ప్రసాద్, ఖమ్మం పట్టణ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల. నాగేశ్వర రావు, మాజి ఎం యల్ ఎ కొండబాల. కోటేశ్వర రావు,మాజి ఎం యల్ సి పొట్ల. నాగేశ్వర రావు, రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల యుగంధర్,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, అనుబంధ సంఘాల నాయకులు,కార్పొరేటర్ లు,ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న, కేసిరెడ్డి సురేష్ రెడ్డి,సుంకర భద్రా చారీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పెద్ద కొండూరు గ్రామ సర్పంచ్ కి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ వై నాయకుడు గడగోట్టి మధు యాదవ్.

**చౌటుప్పల్, డిసెంబర్ 23(క్రైమ్ మిర్రర్) :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా గెలుపొందిన చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామ సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలుపొందిన గుండెబోయిన శిరీష ఇస్తారి యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు గడగోట్టి మధు యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తారని, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిబద్ధతతో పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహ యాదవ్, లక్ష్మయ్య, ఐలయ్య, శ్రీశైలం, మహేష్ ,బుద్దేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా హేమంత్ గౌడ్ గురుస్వామి 18వ.మెట్టు మహా పడి పూజ

స్వామియే... శరణం అయ్యప్ప అంటూ మారుమ్రోగిన పూజ ప్రాంగణం

భక్తులను అలరించిన స్వామివారి అభిషేకం, బగ్గిపై అయ్యప్ప స్వామి ఊరేగింపు

**మహేశ్వరం ప్రతినిధి ( క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ,సత్యనారాయణ గార్డెన్ లో అయ్యప్ప స్వామి శరణు గోషలతో మారుమ్రోగాయి. శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్ గౌడ్,శంకరయ్య అధ్వర్యంలో నిర్వహించిన పుంజాల హేమంత్ గౌడ్ గురుస్వామి 18 వ.మెట్టు మహా పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. పూజను తిలకించడానికి రెండు కళ్ళు చాలవన్నట్టుగా కన్నుల పండుగగా జరిగింది. పూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వామికి అభిషేకం, బగ్గిపై ఆభరణాల ఊరేగింపు,ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.పదునెట్టాంబడి పడిపూజలో కొబ్బరి చెట్టుకు పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి పదునెట్టాంబడి పడిని గురుస్వాముల అధ్వర్యంలో హేమంత్ గురుస్వామి కుటుంబ సభ్యుల చేత పడి వెలిగించారు.రెయిన్ బజారుకు చెందిన



వేణుగోపాల్ భజన మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు,అన్నవితరణ గణించారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ సన్నిధానం స్వాములు, గురుస్వాముల తో పాటు వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# శంకర్ పల్లి బీడీఎల్ చౌరస్తా సెంటర్ లో ఫ్లడ్ లైట్ల పోల్ ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలు నివారించండి

శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్ కుమార్, కమిషనర్ కు వినతి

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్ పల్లి బీడీఎల్ చౌరస్తా సెంటర్ పాయింట్ లో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఫ్లడ్ లైట్ల స్థంభాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని, మంగళ వారం నాడు శంకర్ పల్లి మున్సిపల్ కమిషనర్ యోగేష్ కు శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్ కుమార్ వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చౌరస్తాలో రాత్రి వేళ చాలా చీకటిగా ఉండడం తో పటాన్ చేరువు మరియు హైదరాబాద్ మార్గాల ద్వారా శంకర్ పల్లి కి వచ్చే రోడ్డు పల్లంగా ఉండడం, మరో వైపు చీకటిగా ఉండడం వల్ల వేగంగా వచ్చే వాహనాలు రోడ్డు ప్రమాదాలకు గురయ్యే ప్రమాదం పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అంతే కాకుండా మద్యం మత్తులో ఉన్న వాల్లు, ఆకతాయిలు వేగంగా వెలితే ప్రాణాలు పోయో ప్రమాదం ఉందన్నారు. అక్కడే ఉన్న రెడ్డి కాలనీ కి సంబంధిన విద్యార్థులు, ఉద్యోగస్తులు మరియు ఆ దగ్గరలోనే ఉన్న అయ్యప్ప స్వామి టెంపుల్ కు వచ్చే భక్తులు ఆ చౌరస్తా



గుండానే రాకపోకలు సాగిస్తుంటారు. కాబట్టి వెంటనే సంబంధిత శాఖ అధికారులు, స్థానికి కమిషనర్, విద్యుత్ శాఖ ఏఈ, జిల్లా కలెక్టర్ స్థానికి ఎమ్మెల్యే యాదయ్య, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిలు వెంటనే స్పందించి ఫ్లడ్ లైట్ల పోల్ తో పాటు స్పీడ్ బ్రేకర్లు కూడా ఏర్పాటు చేయాలని శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్ తో పాటు ఉపాధ్యక్షులు సీ.జైరాంరెడ్డి, పీ.కార్తీక్ లు, వేణేంద్ర , జాయింట్ సెక్రటరీ రవి యాదవ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మహేందర్ రెడ్డి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్దే నా ప్రధాన లక్ష్యం

జంగారెడ్డిపల్లి సర్పంచ్ కోమటిరెడ్డి అమరేందర్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ వలిగొండ మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామపంచాయతీలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులుగా గెలుపొందిన వారు సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు.అనంతరం సర్పంచ్ కోమటిరెడ్డి అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ముందుంటానని ఎలాంటి సమస్యలనైనా పరిష్కరిస్తానని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని,గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పిసాటి సదానంద రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి,బద్దం భీమారం రెడ్డి,



రఘుపతి రెడ్డి, సైదులు రెడ్డి, మల్లారెడ్డి, నర్సిరెడ్డి, పాండురంగారెడ్డి, నరసింహారెడ్డి, శివరాత్రిశ్రీనివాస్, వెంకటేష్, శ్రీనుఆలకుంట్ల రాజు,బొంత నరసింహ, వెంకటేష్, గ్రామ పెద్దలు ప్రజలు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలకు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ వార్డు సభ్యులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

**పిట్లం క్రైమ్ మిర్రర్ :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం రాంపూర్(కలన్) గ్రామంలో నూతనంగా ఎన్నికైన బిజెపి పార్టీ వార్డు మెంబర్లను మంగళవారం సన్మానించిన జుక్కల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరుణతార మరియు పిట్లం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సాయి రెడ్డి శాలువాలు కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో పిట్లం మండల భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి సిహెచ్ రాజు,ఎన్.ఆనంద్,పి.రవి,ఎం.గంగాధర్,సిహెచ్ రమేష్,పి.మహేందర్,తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గుర్నాథ్ పల్లిగ్రామపంచాయతీలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులుగా గెలుపొందిన వారు సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు.అనంతరం సర్పంచ్ ఆవుల నరసింహ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ముందుంటానని ఎలాంటి సమస్యలనైనా పరిష్కరిస్తానని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని,గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహ కొమురయ్య గణేష్ యాదయ్య నరేష్ మధు కిష్టయ్య బిక్షపతి రమేష్ గ్రామ పెద్దలు ప్రజలు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత రైతన్న ఆనందంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది.

శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్ కుమార్

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** రైతు దినోత్సవం సందర్భంగా రైతుకు సన్మానం ఆరుగాలం కష్ట పడే అన్నదాత రైతన్న ఆనందంగా ఉంటేనే దేశంలో ప్రజలు సంతోషంగా ఉంటారని శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్ కుమార్ పేర్కొన్నారు. రైతు దినోత్సవం సందర్భంగా మంగళవారం సేవా ఫౌండేషన్ సభ్యులు స్థానిక రైతుకు శాలువా కప్పి నోరు తీపి చేసి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ వ్యవ సాయం అంటేనే సహాయం అని అగ్రికల్చర్ అంటేనే కల్చర్ అని నిరూపిస్తున్న రైతు కుటుంబాన్ని అన్నం తినే ప్రతీ కుటుంబం గుర్తు చేసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలను, నకిలీ ఎరువులను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అరికట్టాలన్నారు. వచ్చే సంవత్సరం నుండైనా రైతు దినోత్సవాన్ని ప్రతీ మండల కేంద్రంలో ఘనంగా జరపాలని రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి నరేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సీ.జైరాంరెడ్డి, పీ.కార్తీక్ లు, జెనరల్ సెక్రటరి వేణేంద్రచారి, జాయింట్ సెక్రటరీ రవి యాదవ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మహేందర్ రెడ్డి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామికి శుభాకాంక్షలు తెలియ జేసిన

జనగాం రజక సంఘం నాయకులు




**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 23(క్రైమ్ మిర్రర్):** గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా గెలుపొందిన సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలుపొందిన ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన జనగాం ముత్యాలమ్మ రజక సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో జనగాం ముత్యాలమ్మ రజక సంఘం నాయకులు ఐతరాజు పెద్ద యాదయ్య, ఐతరాజు యాదయ్య , వీహెచ్పీ మండల ప్రెసిడెంట్ ఐతరాజు స్వామి, అమనగంటి తిరుమలేష్, ఐతరాజు రాజు తదితరులు పాల్గొన్నారు.

## గొర్లకు మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ చేసిన సర్పంచ్ విజయలక్ష్మి, లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 23(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గొర్లకు, మేకలకు నట్టల నివారణ మందు పశు వైద్య అధికారి డాక్టర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,అందె యాదయ్య, పల్లె గోపాల్ రెడ్డి, ఎండి రహీం షరీఫ్, గునిగంటి రాజు గౌడ్, కడారి శంకరయ్య, అబ్బు, సాదిక్, ఎడ్ల నరసింహ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## వేములకొండ గ్రామ అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం

సర్పంచ్ ఏర్పుల వెంకటేశం



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామపంచాయతీలో ప్రజలచే ఎన్నుకోబడిన సర్పంచ్ ఏర్పుల వెంకటేశం మరియు ఉప సర్పంచ్ వార్డు సభ్యులు సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు.అనంతరం ఎన్నికైన పాలకవర్గాన్ని ఘనంగా శాలువతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ ఏర్పుల వెంకటేశం మాట్లాడుతూ గ్రామ అభివృద్దే నా ప్రధాన లక్ష్యం అని గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని,స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామానికి అధిక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు వివిధ పార్టీల నాయకులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీలోకి భారీగా చేరికలు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామానికి చెందిన పలువురు యువకులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ,రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ ల సమక్షంలో పార్టీలో చేరారు.మంగళవారం హైదరాబాదులోని సిపిఎం రాష్ట్ర కార్యాలయం ఎంబి భవన్ లో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కండువాలు కప్పి యువకులను పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జాన్ వెస్లీ, జహంగీర్ లు మాట్లాడుతూ దేశంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది ఎర్ర జెండా మాత్రమేనని సమ సమాజంరావాలని,దోపిడీ పీడనల నుండి విముక్తి కావాలని సిపిఎంపనిచేస్తుందన్నారు,రాష్ట్రంలో పాలకవర్గ,ప్రతి పక్ష పార్టీలు ఒకవైపు యువకులను మద్యం మత్తులోముంచి,మరొకవైపు కుల,మతం పేరుతో వారిని ప్రశ్నించకుండా చేస్తున్నాయని అన్నారు.రాష్ట్రంలో యువకులందరూ పాలకవర్గ మరియు ప్రతిపక్ష పార్టీల విధానాలను అర్థం చేసుకొని ప్రజల కోసం పోరాడే సిపిఎం జెండా కిందికి రావాలని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగాపోరాటాలను నిర్వహించాలని




ఆయనపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులుకొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కమిటీ సభ్యులు, గాజుల ఆంజనేయులు, శాఖ కార్యదర్శి భీమన బోయిన జంగయ్య, నాయకులు ఏనుగు ప్రభాకర్ రెడ్డి, పార్టీలో చేరిన వారు కాసుల రవి, నకిరేకంటి మహేందర్, దుబ్బ నరసింహ, పూసుకురి జాన్, దుబ్బమహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం జి రామ్ జి ఉపాధి బిల్లును ఉపసంహరించుకోవాలి

ఎండి పాషా, దొడ యాదిరెడ్డి,గోశిక కరుణాకర్

**చౌటుప్పల్. డిసెంబర్ 23. క్రైమ్ మిర్రర్ :** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పార్లమెంటులో ప్రవేశపెట్టిన జి రాం జీ ఉపాధి బిల్లు వ్యవసాయ కార్మికులకు పేదలకు కూలీలకు తీవ్రంగా నష్టం చేస్తుందని ఈ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు, చౌటుప్పల మండల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బస్టాండు ముందర బిల్లు ప్రతులను దగ్గం చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఎండి పాషా మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన అంగ బలంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పేరును రద్దుచేసి, ఆ స్థానంలో జి రాం జీ ఉపాధి బిల్లును తీసుకురావడం జరిగిందని ఈ బిల్లు దేశంలోని వ్యవసాయ కార్మికులకు, పేద రైతులకు, కూలీలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని అన్నారు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దూడ యాదిరెడ్డి మాట్లాడుతూ... పేరు మాత్రమే మారుస్తున్నామని ఇది మెరుగైనటువంటి బిల్లు అని 100 రోజుల పని 125 రోజులు పెంచుతున్నామని ఎన్డీఏ పార్లమెంట్లో వాదించడం దుర్మార్గమని అన్నారు. ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు గోశిక కరుణాకర్ మాట్లాడుతూ.. కోట్లాదిమంది గ్రామీణ వ్యవసాయ కార్మికులు ఇతర పేదలకు భరోసాగా ఉన్న 100 రోజులు పని కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేయాలని ఆలోచన బిజెపి ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తూ వచ్చిందని అన్నారు. ఈ ఆలోచన తుది రూపం జి రామ్ జి బిల్లు ద్వారా ఈరోజు తీసుకురావడం జరిగిందని ఈ బిల్లు ద్వారా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొత్త పథకం రూపంలోకి మార్పు చేశారని విమర్శించారు.




రానున్న కాలంలో గ్రామీణ పేదలు పనిని హక్కుగా పొందే అవకాశం ఉండదని అన్నారు. జి రామ్ జి ఉపాధి బిల్లులో 60 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని పేర్కొనడం ఉపాధి చట్టాన్ని నీరుగార్చడమే అని అన్నారు. పని ప్రదేశాలలో యంత్రాల వినియోగం పై ఉన్న నిషేధాన్ని కూడా ఈ బిల్లులో ఎత్తివేశారని అన్నారు. 2004లో సిపిఎం వామపక్షాల పార్టీల సపోర్టుతో ఏర్పడిన యూపీఏ ప్రభుత్వంపై ఒత్తిడి చేసి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సిపిఎం వామపక్ష పార్టీలు తీసుకు వచ్చాయని అన్నారు. తక్షణమే జి రామ్ జి ఉపాధి బిల్లును ఉపసంహరించుకోవాలని పాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ ,బత్తుల దాసు, చీమ కన్నుల శ్రీరాములు ,రైతు సంఘం నాయకులు ఆకుల ధర్మయ్య, పర్ని ధర్మారెడ్డి, జివిపిఎస్ జిల్లా నాయకులు బండారు నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బోయ యాదయ్య, తూర్పునూరు మల్లేశం, సబ్బిడి శ్రీనివాస్ రెడ్డి, చికూరి ఈ దయ, జంగయ్య ,మోగుదాల రాములు, పెంటయ్య , తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల ప్రజా బాట

**చౌటుప్పల్.డిసెంబర్ 23. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణంలో మంగళవారం విద్యుత్ ఉద్యోగులు ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి వారం రోజులలో మూడు రోజులు ఫీల్డ్ మీద విద్యుత్ స్తంభాల వద్ద, ట్రాన్స్ఫర్ ల వద్ద మరమత్తులు చేస్తారు. చౌటుప్పల్ పట్టణం రత్నానగర్ లోని ట్రాన్స్ఫార్మర్ ల వద్ద మరమ్మత్తులు, పరిసరాల పరిశుభ్రత, ట్రాన్స్ఫార్మర్ ఫీజులు పరిశీలించి బాగు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి.ఈ డీఎస్ మల్లికార్జున్ పనులు పర్యవేక్షించారు. అనంతరం వారు



మాట్లాడుతూ.. విద్యుత్ సంస్థ ఉద్యోగులు వారంలో మూడు రోజులు ప్రజాబాట కార్యక్రమం నిర్వహించాలని అందులో భాగంగా ట్రాన్స్ఫార్ల వద్ద మరమ్మతులు చేయాలని ఇలా చేయడం వలన విద్యుత్ ఆదాతో పాటు విద్యుత్ సప్లై సక్రమంగా వినియోగం అవుతుందని తెలిపారు. అలాగే వినియోగదారులకు సేవలు అందించినట్లు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి పద్మ, ఏ.ఈ సతీష్, లైన్మెన్ తిరుమలయ్య, జూనియర్ లైన్మెన్ నాగరాజు, బిక్షపతి, శ్రీనివాస్ రాజు, నరసింహ, జైపాల్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ఏఐజి హాస్పిటల్ డాక్టర్ వి కులకర్ణి డాక్టర్ దువ్వూరి నాగేశ్వరరావు టీం వారి సౌజన్యంతో హెల్త్ క్యాంపు నిర్వహించినారు ఈ కార్యక్రమాన్ని పెద్దకాపర్తి సర్పంచ్ కాటశి వెంకటేశం ప్రారంభించారు. నిరుపేదలైన వ్యవసాయ కూలీలు రైతులు ఈ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఓర్సు సైదులు ఏర్పుల యాదయ్య చిలుకల కృష్ణ నరేష్ తదితరులు పాల్గొన్నారు హార్ట్ లివర్ కిడ్నీ సంబంధించిన స్కానింగ్లు టెస్టులను ఉచితంగా పరీక్షలు చేసిఉన్నారు.

## చౌటుప్పల్ లో కేటీఆర్ కు ఘన స్వాగతం చౌటుప్పల్.



**డిసెంబర్ 23. క్రైమ్ మిర్రర్ :** మాజీ మంత్రి,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం హైదరాబాద్ నుండి చౌటుప్పల్ మీదుగా నల్గొండ వెళ్తున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గిర్కాటి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ కార్యకర్తలు,బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు, మహిళలు పూలమాలలతో వారికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,మల్కాపురం సర్పంచ్ గిర్కాటి నిరంజన్ గౌడ్, చిన్నం బాలరాజ్, రవికుమార్, చెమగోని మహేష్,శ్రీనివాస్ రెడ్డి, ఊడుగు మల్లేష్ గౌడ్, యాదయ్య గౌడ్, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటు తో వ్యక్తి మృతి



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో మృతుడు గుంటోజు వెంకటేశ్వర్లు తండ్రి బుచ్చయ్య, వయసు: 44 సంవత్సరంలు, కులం:కమ్మరి, వృత్తి: కార్పెంటర్, నివాసం: శివాలయం వీధి, చిట్యాల మున్సిపాలిటీ అను అతడు ఉదయం అందాజా 05:00గంటల సమయంలో తనకు చాతిలో నొప్పిగా ఉందని డాక్టర్ వద్దకు వెళ్లి చూపించుకోని వస్తానని ఇంట్లో తన భార్యకు చెప్పి బైక్ పై వెళుతూ మార్గమధ్యలో చిట్యాల లోని బొబ్బిలి రాంరెడ్డి ఇంటి ఎదురుగా వచ్చేసరికి మృతుడు రోడ్డు పై స్పృహ తప్పి పడిపోయి ఉండగా, బొబ్బిలి రాంరెడ్డి చూసి మృతునికి సి ఆర్ పి చేసి అతని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి మృతున్ని తదుపరి చికిత్స గురించి నార్కెట్ పల్లి కామినేని ఆసుపత్రికి తరలించగా అక్కడ డ్యూటీ డాక్టరు పరీక్షించి మృతుడు అప్పటికే చనిపోయినాడు అని నిర్ధారించినాడని. మృతుడు వెంకటేశ్వర్లు గుండెపోటుతో గాని, ఇతర కారణముల వలన గాని చనిపోయి ఉండవచ్చు అని మృతుని భార్య అయిన ఫిర్యాదురాలు గుంటోజు పద్మ, దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రవికుమార్ తెలిపారు

# తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాలుగవ మహాసభలను విజయవంతం చేయండి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ వలిగొండ కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 28,29 న జరిగే టిపిఎఫ్ రాష్ట్ర నాలుగోవ మహాసభల కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా టీపీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కావలియాదయ్య,మండల కమిటీ కన్వీనర్ రాపోలు పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష సాధన ఉద్యమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ క్రియాశీల పాత్ర నిర్వహించిందని మలిదశ ఉద్యమ సందర్భంలో తెలంగాణ జనసభ, తెలంగాణ ఐక్య కార్యచరణ కమిటీగా ఆ తర్వాత 2009 డిసెంబర్ ప్రకటన వచ్చి వెనుకకు వెళ్ళిన సందర్భంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఉద్యమానికి ఎదురవుతున్న ఆటంకాలను గమనించి 2010 అక్టోబర్ 9 న అమరుడు గద్దర్, ఆకులభూమయ్య, ప్రజాస్వామిక ఉద్యమకారుల నేతృత్వంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ గాఆవిర్భవించింది.ప్రత్యేక ప్రజాస్వామిక తెలంగాణే లక్ష్యంగా పోరాడాలని ఈ రాజకీయ పార్టీల పొత్తులు లాబింగ్ తో తెలంగాణ రాదని కేవలం పార్లమెంటు బిల్లు ద్వారానే తెలంగాణ రాష్ట్రాన్ని సాధిస్తామని అందుకోసం నిరంతర పోరాటం అవసరమని గుర్తించి అనేక ఉద్యమ శక్తులను సంఘాలను విద్యార్థి ఉద్యమాలను ఏకతాటిపైకి తెచ్చి ఊరు ఊరు తిరిగి తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని ముందు వరుసలో ఉండి నడిపిందని అందుకోసం తెలంగాణ ప్రజా ఫ్రంట్ జనసభ నుండి మొదలుపెడితే తెలంగాణ రాష్ట్రం సాకారం అయ్యేవరకు ఆ తర్వాత కూడా అనేక త్యాగాలకు సిద్ధపడుతూ కామ్రేడ్ బెల్లి లలిత, కనకాచారి,ఆకుల భూమయ్య,పులి మామిడి మద్దిలేటి, వంటివారిని ఎందరినో కోల్పోయిన కూడా ప్రజల ఆకాంక్ష అయిన ప్రజాస్వామిక తెలంగాణ ఉద్యమాన్ని కాపాడుకుంటూ వచ్చిందని రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడా తెలంగాణ ఉద్యమంలో భాగమైన మౌలిక ఆకాంక్షల హక్కుల సాధన కోసం నిరంతరం ఇక్కడ ప్రభుత్వాలను నిలదీసి పోరాడుతున్న సందర్భంలో అనేక నిర్బంధాలను ఎదుర్కొంది



చివరకు గత ప్రభుత్వం టీపీఎఫ్ పై నిషేధాన్ని విధించి రాష్ట్ర కమిటీ నాయకులపై కేసులు పెట్టి నెలలు సంవత్సరాల తరబడి జైల్లో నిర్బంధించింది అయినా కూడా నిర్బంధాన్ని ఎదిరించి తిరిగి నిలబడి శక్తిని కూడగట్టుకొని పోరాడుతుంది.ఈ సందర్భంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ డిసెంబర్ 28,29 తేదీలలోహైదరాబాదులో రాష్ట్ర నాలుగో మహాసభలు జరుపుకుంటున్న సందర్భంగా ప్రజలు ప్రజాసామిక వాదులు మేధావులు రచయితలు పాల్గొని తెలంగాణ ప్రజాస్వామిక హక్కుల పోరాటంలో ముందు నడవాల్సిందిగా పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారులు, భారత్ బచావో నాయకుడుప్రజాస్వామికంగా తన గొంతును వినిపిస్తున్న గాదె ఇన్నయ్య ను (ఎన్ఐఏ) పోలీసులు అక్రమంగా నిర్బంధించి ఈరోజు ఉదయం అరెస్ట్ చేయడాన్ని ప్రజా సంఘాల నాయకులు ఖండించారు.బేషరతుగా గాదె ఇన్నయ్యను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి,ఎమ్మెస్ పి మండల అధ్యక్షులు కందుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వి.బి.జీ.రాం జీ బిల్లును వ్యతిరేకిస్తూ నిరసన

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను యథాతథం గా కొనసాగించి కూలీలను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిట్యాల మండల కేంద్రంలో మంగళవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో మోడీ సర్కారు కొత్తగా తీసుక వచ్చిన వి.బి.జీ..రాం.జీ..బిల్లును వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు.బిల్లు ప్రతులను జాతీయ రహదారి పై దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా యుపిఏ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ చట్టం తీసుకు వస్తే, బిజెపి ప్రభుత్వం పేద కూలీల పొట్ట గొట్టే పని చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కొత్త బిల్లును అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పామనుగుళ్ళ అచ్చాలు, శీలా రాజయ్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, జిట్ట సరోజ, మండల నాయకులు అరూరి శ్రీను, ఐతరాజు నర్సింహా, కల్లూరి కుమార స్వామి, కందగట్ల గణేష్, నెలికంటి నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, పంది నరేష్, గోపగోని వెంకన్న,లడే శ్రీను,దేశబోయిన సరస్వతి, అనిత కోనేటి రాములు తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి కి సన్మానం చేసిన

### సిపిఎం నాయకులు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ప్రజా ప్రతినిదులు ప్రజలకు సేవకులుగా ఉండాలి కానీ, పేరు కోసం పాకులాడకూడదని సిపిఎం సీనియర్ నాయకులు, వెలిమినేడు గ్రామ సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి అన్నారు.చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో మంగళవారం నాడు జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా మేజర్ గ్రామ పంచాయతీ వెలిమినేడు గ్రామ సర్పంచ్ గా గెలిపించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.తన గెలుపుతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో సిపిఎం వార్డు మెంబర్ లను గెలిపించిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.ముందుగా సిపిఎం, రైతు, ఐద్వా సంఘాల నాయకులు, సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి ని, వివిధ గ్రామాల లో సిపిఎం బలపర్చగా గెలుపొందిన వార్డు మెంబర్ లను పార్టీ జిల్లా కమిటీ , మండల కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించి, సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య,మల్లం మహేష్, జిట్ట సరోజ, మండల నాయకులు అరూరి శ్రీను, సీనియర్ నాయకులు పామనుగుళ్ళ అచ్చాలు, శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి,నెలికంటి నర్సింహా,జిట్ట స్వామి, పంది నరేష్, కల్లూరి కుమార స్వామి, కందగట్ల గణేష్, దేశబోయిన సరస్వతి, నాతి వెంకట్రామయ్య,లడే శ్రీను,అనిత,పామనుగుళ్ళ ధశరథ,గోపగోని వెంకన్న, కోనేటి రాములు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ పోచమ్మ అమ్మవారి 28వ వార్షిక బ్రహ్మోత్సవాలు

నాభిశిల (బొడ్డురాయి) ఘనంగా బోనాలు

బిజెపి సీనియర్ నాయకులు కంచి మహేందర్

**కూకట్ పల్లి, డిసెంబర్ 23 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పోచమ్మ దేవాలయంలో మంగళవారం అమ్మవారి 28వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా బొడ్డురాయి బోనాలు నిర్వహిస్తున్నట్టు నిర్వహకులు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృత అభిషేకం, అలంకార, కుంకుమ అర్చన, హారతి, తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా మంగళవారం దుర్గా హెూమం, సువాసిని పూజ, లలితా సహస్ర నామ పారాయణ, సామూహిక కుంకుమార్చన జరుగుతుందన్న అన్నారు. అనంతరం బొడ్డురాయి, బోనాలు జరిగిన అనంతరం అన్నదానం వితరణ జరిపారు. ఈ నేపథ్యంలో ఫతేనగర్ డివిజన్ ప్రజలు భక్తులు అందరు పూజలలో అధిక సంఖ్య లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని స్థానిక నాయకుడు కంచి మహేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో కంచి స్వామి, కంచి పాండు, మహేష్, కంచి దినేష్, కంచి ప్రశాంత్, మింటు, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇమ్మానుయేల్ ఏమ్.బి. చర్చ్ లో క్రిస్మస్ శోభ

**ఘనంగా 'యూత్-క్రిస్మస్' వేడుకలు**

**బాలానగర్, డిసెంబర్ 23 (క్రైమ్ మిర్రర్) :** యేసుక్రీస్తు జననం సందర్భంగా ప్రపంచమంతా ఆనందోత్సాహాలతో జరుపుకునే క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని, సనత్ నగర్ డివిజన్ ఇమ్మానుయేల్ ఏమ్.బి. చర్చ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'యూత్-క్రిస్మస్' వేడుకలు సోమవారం సాయంత్రం అంబరాన్నంటాయి. చర్చ్ యూత్ ప్రత్యేక చొరవతో ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు లిటిల్ బ్లెస్సింగ్ చిల్డ్రన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు ఏమ్.జె. పరంజ్యోతి ముఖ్య అతిథిగా హాజరై వాక్యోపదేశం చేశారు. క్రైస్తవ సోదర, సోదరీమణులకు ఆయన ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పండుగ స్ఫూర్తిని, యేసుక్రీస్తు నిస్వార్థమైన ప్రేమ సందేశాన్ని వివరిస్తూ సభలో పాల్గొన్న వారందరికీ అమూల్యమైన సందేశాన్ని అందించారు. యూత్ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు, క్విజ్ పోటీలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ థీమ్‌తో యవ్వనస్థులు సమైక్యంగా ప్రత్యేక క్రిస్మస్ గీతాలను ఆలపించి, ఆకర్షణీయమైన నృత్యాలు చేశారు. ఈ ప్రదర్శనలు ఆహూతులను ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా చర్చ్ సభ్యులు, కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొని, క్రిస్మస్ ఉత్సవాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టర్లు రేవ్.ఎర్ర శ్రీనివాస్, రేవ్. ఏమ్.జె. క్లెమెంట్, యూత్ ఛైర్మెన్ సానిల్, సభ్యులు బన్నీ, అనిల్, జెస్సీ, స్టెల్లా, వసుంధర, అనురాధ, జెస్సికా, షారన్, రెచల్, క్రిస్సీ, ఉదయ్, రత్నం, సుమాంజలి, జయంతి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# వికలాంగుల భూమిపై కన్నేస్తారా?

- న్యాయస్థానాల ఉత్తర్వులు బేఖాతరు.. అధికారుల నిమ్మకు నీరెత్తిన వైఖరి
- మా భూమిలోకి మమ్మల్నే రానివ్వరా?.. వికలాంగుల కుటుంబం ఆవేదన
- ప్రజా ప్రతినిధుల మౌనం వెనుక మర్మమేమిటి?

**కూకట్‌పల్లి, డిసెంబర్ 23 (క్రైమ్ మిర్రర్):** మాది వికలాంగుల కుటుంబం.. న్యాయస్థానాల నుంచి రక్షణ ఉత్తర్వులు ఉన్నా మా భూమిలోకి మమ్మల్నే రానివ్వడం లేదు. స్థానిక ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా కనీసం స్పందించడం లేదు. మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్న కాలనీవాసుల దౌర్జన్యం నుంచి మాకు రక్షణ కల్పించండి అంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ, ఆల్విన్ కాలనీ డివిజన్ తులసీనగర్‌లోని సర్వే నంబర్ 325, 326, 333, 34, 35 పరిధిలో ఉన్న సుమారు 1.20 గుంటల భూమికి సంబంధించి యజమాని మల్లమ్మ సోమవారం ఆందోళన వ్యక్తం చేశారు. తమ స్థలాన్ని ఇప్పటికే కొందరు అక్రమంగా ఆక్రమించుకుని నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని, ప్రస్తుతం మిగిలి ఉన్న సుమారు 1500 గజాల ఖాళీ స్థలంలోకి వెళ్తుంటే స్థానికులు అడ్డుకుంటున్నారని వాపోయారు.

### కోర్టు ఆదేశాలున్నా.. పట్టించుకోరా?

తమ భూమికి సంబంధించి హైకోర్టుతో పాటు, జిల్లా సివిల్ కోర్టు నుంచి తమకు అనుకూలంగా 'ఇంజాక్షన్ ఆర్డర్' ఉందని బాధితులు తెలిపారు. ఈ వ్యవహారంలో 22 మందిపై కేసులు కూడా వేశామని పేర్కొన్నారు. స్థలాన్ని సర్వే చేసి చూపించాలని కోర్టు జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించినా.. క్షేత్రస్థాయిలో అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. కోర్టు ఉత్తర్వులను సైతం ఖాతరు చేయని అధికారుల తీరుపై బాధితులు మండిపడుతున్నారు.

### తప్పుడు రిజిస్ట్రేషన్లతో కుట్రలు

లక్ష్మీనరసింహస్వామి వెల్ఫేర్ అసోసియేషన్ పేరుతో



కొందరు కాలనీవాసులు కుమ్మక్కై తమ భూమిని కాజేయడానికి చూస్తున్నారని మల్లమ్మ ఆరోపించారు. సర్వే నంబర్ 325/ఏ లో ఉన్న తమ భూమిని.. '325/ఈ' పేరుతో పద్మ అనే మహిళ ద్వారా తప్పుడు రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

### ప్రజా ప్రతినిధుల చిత్తశుద్ధి ఏది?

గత ఏడాది కాలంగా ఓ వికలాంగుల కుటుంబం తమ న్యాయమైన హక్కు కోసం పోరాడుతుంటే.. స్థానిక ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఓట్లు అడిగేటప్పుడు కనిపించే సామాజిక బాధ్యత, వికలాంగులకు అన్యాయం జరుగుతుంటే ఎందుకు కనిపించడం లేదని బాధితులు ప్రశ్నిస్తున్నారు. సమస్యను దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడం, అక్రమార్కులకు వత్తాసు పలికేలా మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనాతా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి.. తమ భూమిని తమకు అప్పగించాలని, దౌర్జన్యానికి పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ వికలాంగుల కుటుంబం వేడుకుంటోంది.

# కుల మతాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడంలో ఎల్లప్పుడూ ముందుంటా

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, డిసెంబర్ 23 (క్రైమ్ మిర్రర్) :** క్రిస్టియన్ ప్రజలకు ఎవరైనా ఎలాంటి ఆపద ఉన్న అండగా ఉంటానని పార్టీలకు అతీతంగా వారికి కావలసిన సేవలు అందించడంలో ముందుంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు కూకట్ పల్లి నియోజకవర్గం లో క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కూకట్ పల్లి శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్లో నియోజకవర్గంలోని క్రిస్టియన్ మహిళలు పాస్టర్లతో కలిపి సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రిస్టియన్ మతస్థులకు బట్టలను పంపిణీ చేసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్రిస్మస్ వేడుకలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రిస్మస్ సందర్భంగా నియోజకవర్గంలోని క్రిస్టియన్ ప్రజలకు భోజనాలను పెట్టి బట్టల పంపిణీ చేయడం ఆనవాయితీగా చేస్తున్నాం. కెసిఆర్ ప్రభుత్వం హయాంలో కులాలకు మతాలకు అతీతంగా ప్రతి మతానికి వాళ్ళ ముఖ్యమైన పండుగలకు బట్టల పంపిణీ చేసేవాళ్లం, అలాంటిది కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ రెండు సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క పండక్కు కూడా బట్టలు పంపిణీ చేయలేదని అన్నారు. పార్టీలకు అతీతంగా ఫాస్టర్ లందరూ సెమీ క్రిస్మస్ వేడుకలకు వస్తుంటే కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులు భయభ్రాంతులకు గురి



చేస్తున్నారని, ఎవరు ఎలాంటి ఇబ్బందులు పెట్టిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని అన్నారు. నియోజకవర్గంలోని కెపిహెచ్బి కాలనీలో హిందువులకు, ముస్లింలకు, క్రిస్టియన్లకు గ్రేవీ యార్డులను ఏర్పాటు చేశామని భవిష్యత్తులో వారికి సేవలు అందించడంలో తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, రవీందర్ రెడ్డి, సతీష్ గౌడ్, మహేశ్వరి శ్రీహరి, శిరీష బాబురావు, సబిహా గౌసుద్దీన్, తూము శ్రావణ్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు శ్రమ దేశానికి ఆధారం

- విద్యార్థులలో రైతు చైతన్యం నింపిన జాతీయ రైతు దినోత్సవం
- హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు
- రైతును గౌరవించడం నిజమైన పౌరసత్వం : ప్రతాప్ రెడ్డి




**అనంతపురం, డిసెంబర్ 23(క్రైమ్ మిర్రర్):** అనంతపురం నగరం నుంచి హైదరాబాద్ జాతీయ రహదారిలో హర్ష టయోటా షోరూం ఎదురుగా ఉన్న ప్రముఖ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అయినా హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం జాతీయ రైతు దినోత్సవం ఘనంగా జరిగింది. మన దేశానికి వెన్నుముకైనా రైతుల సేవలను గుర్తిస్తూ స్థానిక హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో రైతు దినోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల జీఎం రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ రైతుల కష్టం లేకుండా మనకు ఆహారం లభించదని, మన దేశానికి వెన్నుముక రైతుని అలాంటి రైతులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రైతుల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తూ ప్రసంగించారు. అలాగే పాఠశాల సీఈవో ప్రతాపరెడ్డి మాట్లాడుతూ మనం తినే ప్రతి గింజ వెనక రైతు కష్టం దాగి ఉందని రైతు శ్రమను గౌరవించడమే నిజమైన దేశభక్తిని, వ్యవసాయం మన సంస్కృతి, సాంప్రదాయమని రైతు సంతోషిస్తే దేశం సుసంపన్నమవుతుందని, భూమిని పూజించేవాడే నిజమైన రైతని అలాంటి రైతులను ఆదుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అని రైతు కష్టం గుర్తిస్తే మనకు ఆహారం విలువ తెలుస్తుందని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రైతులు విద్యార్థులకు రైతుల జీవన విధానం వారి రోజువారి కష్టాలు ప్రకృతి మీద ఆధారపడి వ్యవసాయం వంటి అంశాలు విద్యార్థులకు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రైతుల జీవితం ఆధారంగా రూపొందించిన నాటికలు రైతును మైమరిపించే పాటలు నృత్యాలతో రైతుల వేషాధారణలో పాల్గొని రైతు జీవితాన్ని కళ్ళ ముందు నిలబెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జీఎం రామసుబ్బారెడ్డి , సీఈవో ప్రతాపరెడ్డి ,ఏజీఎం శంకర్ నారాయణ ,ప్రిన్సిపాల్ ఉమా ,ఉపాధ్యాయులు ,విద్యార్థులు ,రైతులు ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహాలింగాపురం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమాణస్వీకారం



**క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి:** రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలంలోని మహాలింగాపురం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా, శాంతియుత వాతావరణంలో జరిగింది. గ్రామపంచాయతీ సెక్రటరీ యామసాని తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, ఎంపీడీవో కార్యాలయ సూపర్‌డెంట్, స్పెషల్ ఆఫీసర్ గోపాలకృష్ణ చేతుల మీదుగా మాచన్న గారి రాఘవేందర్ రెడ్డి నూతన గ్రామ సర్పంచ్‌గా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఉపసర్పంచ్‌గా అంతారం శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వార్డు సభ్యులు తమ తమ పదవులకు ప్రమాణస్వీకారం చేశారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి ఘనత చేకూర్చారు. ప్రమాణస్వీకారం అనంతరం సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఇది తన వ్యక్తిగత విజయం కాదని, గ్రామ ప్రజల సమిష్టి విజయం అని పేర్కొన్నారు. సర్పంచ్ పదవి అధికారానికి కాదు, సేవకేనని స్పష్టం చేస్తూ గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమన్నారు. మౌలిక వసతుల అభివృద్ధి, విద్య%-%యువత పురోగతి, ఆరోగ్యం%-%పారిశుధ్యం, మహిళా సాధికారత, రైతులు%-%కార్మికుల సంక్షేమం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. గ్రామంలో రాజకీయాలకు అతీతంగా పాలన సాగుతుందని, ఐక్యతతో ముందుకు సాగితే మహాలింగాపురం ఆదర్శ గ్రామంగా నిలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం నూతన పాలకవర్గం తొలి సమావేశం నిర్వహించి గ్రామ సమస్యలపై చర్చించి అభివృద్ధి దిశగా ముందడుగు వేసింది.

# వైజ్ఞానిక ప్రదర్శనలో ముత్యాల శ్రీజకు ప్రథమ బహుమతి



**చౌటుప్పల్. డిసెంబర్ 23. క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి జిల్లా స్థాయిలో నిర్వహించిన "బాల వైజ్ఞానిక ప్రదర్శన" 2025-26 పోటీలు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల వలిగొండలో డిసెంబర్ 22,23 తేదీలలో నిర్వహించారు .ఈ పోటీలలో జూనియర్ విభాగంలో చౌటుప్పల్ మండలం, లింగోజిగూడెం జడ్.పి.హెచ్.ఎస్ కు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థిని ముత్యాల శ్రీజ " సుస్థిర వ్యవసాయం" అనే అంశంలో విశేష ప్రతిభ ను కనబరిచి ప్రథమ బహుమతి పొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్ తెలిపారు. ప్రథమ బహుమతిని యాదాద్రి జిల్లా విద్యాశాఖ అధికారి కే సత్యనారాయణ తన చేతులు మీదుగా విద్యార్థిని ముత్యాల శ్రీజకు అందజేశారు. ప్రథమ బహుమతి పొందిన ముత్యాల శ్రీజను, తీర్చిదిద్దిన సైన్సు ఉపాధ్యాయులు కె.ఆర్. మాధవరెడ్డి,అరుణ లను ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జన్ను సాయి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, డిసెంబర్ 23 (క్రైమ్ మిర్రర్) :**కూకట్ పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జన్ను సాయి శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని కలిసి ఆశీర్వాదం తీసుకొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, ఎర్రబెల్లి సతీష్ రావు, సీనియర్ యూత్ అధ్యక్షుడు పాతూరి గోపి, నియోజకవర్గ యస్ సి సెల్ అధ్యక్షుడు బొట్టు విష్ణు, కె పి హెచ్ బి డివిజన్ ప్రధాన కార్యదర్శి గొర్తి రాజేష్ రాయ్, సతీష్ గుప్తా, బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యశ్వంత్ కుమార్, సముద్రాల శ్రీకాంత్, పవన్, సందీప్ వర్మ, సత్యనారాయణ రెడ్డి, రవి వర్మ, విశ్వనాథ్, కృష్ణ, ఆనంద్,తదితరులు పాల్గొన్నారు

## పాస్టర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి, డిసెంబర్ 23 (క్రైమ్ మిర్రర్) :**క్రిస్మస్ నూతన సంవత్సరం సందర్బంగా డి.కిషోర్ ఆధ్వర్యంలో అల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, పీఏసీ చైర్మన్ శేర్లింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పాస్టర్లతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, జిల్లా గణేష్, మల్లేష్, నాగరాజు, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని పండగ దుస్తులను పంపిణీ చేసిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

**బాలానగర్, డిసెంబర్ 23 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ లో పీస్ టెంపుల్ పాస్టర్ డేవిడ్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం మండల సతీష్ గౌడ్ క్రైస్తవులను ఉద్దేశించి మాట్లాడుతూ వారికి క్రిస్మస్ శుభాకాంక్షలు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న కాలంలో ఏసుక్రీస్తు దయవలన అందరూ బాగుండాలని కోరారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా పాస్టర్లకు, పాస్టర్ అమ్మలకు 30 మందికి సొంత నిధులతో దుస్తులను వారికి అందించారు. ఈ కార్యక్రమంలో డేవిడ్ డేనియల్, ప్రకాష్, సునీల్, పాస్టర్ జాన్ పాల్, శశి, రహిమా, వేణు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# జనవరి 1న ఎన్సీపీ జెండా ఆవిష్కరణ

- ఘనంగా రౌండ్ టేబుల్ సమావేశం
- 10 జిల్లాలు - 46 మండలాల కమిటీలు ఏర్పాటు
- ఎన్సీపీ పార్టీ హైకమాండ్‌కు ప్రతిపాదనలు
- భవిష్యత్తు కార్యాచరణ రూపకల్పన
- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్సీపీ బలోపే

**ఖమ్మం డిసెంబర్:23 (క్రైమ్ మిర్రర్):** ఎన్సీపీ పార్టీ ఎన్వైసీ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సమావేశం మద్దిశెట్టి సామేలు ఆధ్వర్యంలో మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, సరోజినాపురం లోని మద్దిశెట్టి నివాసంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ నిర్మాణం, పార్టీ సిద్ధాంతాలు, గ్రామస్థాయి నుంచి పోలింగ్ బూత్ స్థాయి వరకు కమిటీల ఏర్పాటు, మండల కమిటీలు, జిల్లా కమిటీల రూపకల్పనపై విస్తృతంగా చర్చించారు. దీనిలో భాగంగా తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపిక చేసిన 10 జిల్లా కమిటీలు మరియు 46 మండల కమిటీల వివరాలను కేంద్ర ఎన్సీపీ పార్టీ కార్యాలయం, న్యూఢిల్లీకి పంపించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, హనుమకొండ, రంగారెడ్డి, సూర్యాపేట, నల్గొండ తదితర జిల్లాలకు చెందిన పార్టీ క్యాడర్ పాల్గొన్నారు. ఎన్సీపీ పార్టీ ఎన్వైసీ జాతీయ అధ్యక్షులు ధీరజ్ శర్మ గారి నాయకత్వంలో, మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు ఎన్సీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు అజిత్ దాదా గారి ఆశీస్సులతో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఎన్సీపీ పార్టీని బలోపేతం చేయాలని మద్దిశెట్టి సామేలు




కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజులపాటి ఐలయ్య, పొనక రామదాసు, పుట్టబంతి హరిబాబు, ఊకే ఎంకన్న, సూరే సీతారాములు, పలగాని శ్రీనివాస్ గౌడ్, కిన్నెర రామకృష్ణ, ఈదుల రవి, బానోతు శీనన్న, కొంటె కృష్ణ, పేరం మచ్చగిరి, సోయం వెంకటేశు, బిర్రు సామేలు తదితరులు పాల్గొన్నారు. జనవరి 1న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 46 మండలాలు మరియు 10 జిల్లాల్లో ఎన్సీపీ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని మద్దిశెట్టి సామేలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. మద్దిశెట్టి సామేలు ఎన్సీపీ పార్టీ ఎన్వైసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్

## గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా జాతీయ రైతు దినోత్సవం





**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా జాతీయ రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు రైతుల వేషధారణతో అలరించారు. అంతేకాకుండా విద్యార్థులు రైతులు పడే కష్టాలను వివరిస్తూ పాటలు పాడుతూ, రైతుల ప్రాముఖ్యతను తెలియజేస్తూ నాటకాన్ని ప్రదర్శించారు అనంతరం విద్యార్థులను రైతులు చేసే అటువంటి పనులను చూపించడం కోసం వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు చిట్యాల లో పలుమార్లు ఆదర్శ రైతుగా ఎంపికైన కొనతం సంత రెడ్డిని పాఠశాల విద్యార్థులు సన్మానించారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశంలో ఐదవ ప్రధాని అయిన చౌదరి చరణ్ సింగ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయనను భారత దేశ రైతుల విజేతగా పరిగణిస్తూ జాతీయ రైతు దినోత్సవాన్ని జరుపుకుంటాం అని అన్నారు. సైనికులు సరిహద్దుల్లో రక్షణగా ఉంటే దేశానికి అన్నం పెట్టే రైతు మరొక పెద్ద రక్షణగా రైతులు ఉంటున్నారని, భారత రెండవ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జై జవాన్ జై కిసాన్ అనే నినాదాన్ని ఇచ్చాడని అన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో రైతు చేసే కృషి ఎంతో కీలకమని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోలా గోవర్ధన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## చోటా,వేలంగణి గ్లోబల్ స్కూల్ లో క్రిస్టమస్ వేడుకలు






**చౌటుప్పల్.డిసెంబర్ 23. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చోట, వెలంగణి పాఠశాలల్లో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ప్రధానోపాధ్యాయులు క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శాంతాక్లాజ్, మేరీమాత వేషధారణలో పలువురిని అలరింపజేశారు. విద్యార్థుల నృత్యాలు, గానాలు, నాటిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రిన్సిపల్ క్రాంతి కుమార్ క్రిస్మస్ గొప్పతనాన్ని వివరించి విద్యార్థులకు చాక్లెట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రావణి, మౌనిక,శ్రీలత, నీరజ, సహస్ర, ప్రజ్ఞ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రోజ్ బడ్స్ లో జాతీయ రైతు దినోత్సవ వేడుకలు



**చౌటుప్పల్.డిసెంబర్ 23. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని రోజ్ బడ్స్ పాఠశాలలో మంగళవారం జాతీయ రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు రైతుల వేషధారణలో ఆకట్టుకున్నారు. చిన్నారులు రైతులు ఏ విధంగా పంటలు పండిస్తారో ప్రదర్శన రూపంలో చూపించి అబ్బురపరిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బేగం జానీ మాట్లాడుతూ... రైతు దేశానికి వెన్నెముక లాంటివాడని రైతు లేనిదే మనిషి లేడని విద్యార్థులకు తెలిపారు. దేశాన్ని రక్షించే జవానులకు ఎంత ప్రాముఖ్యత ఉందో పట్టెడన్నం పెట్టే రైతన్నకు కూడా అంతే ప్రాముఖ్యత ఉందని వివరించారు. అందుకే జై జవాన్ జై కిసాన్ అనే నినాదం యావత్ బారతావనిలో వినిపిస్తుందని తెలిపారు. అందుకే డిసెంబర్ 23న జాతీయ రైతు దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోతులపురం గ్రామంలో నూతనంగా కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయాలనీ వీడీసీ తీర్మాణం.



**సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 23(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్:** నారాయణపురం మండలం కోతులపురం గ్రామంలో మహిళలు వృద్ధులు కూరగాయల కొనుగోలుకి వేరే ప్రాంతాలకు వెళ్లడం జరుగుతుంది. కాబట్టి వారి ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని వీడీసీ కమిటీ ప్రతి సోమవారం సాయంత్రం ఊరిలో కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది కాబట్టి కోతులపురం, అల్లందేవిచెరువు, చిమిర్యాల, చింతలగూడెం, గుడిమల్కాపురం రైతులు ప్రజలు కోతులపురం గ్రామం మార్కెట్ లోనే అమ్మకాలు కొనుగోలు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీడీసీ కమిటీ సభ్యులు నకిరేకంటి సందీప్,వెంకటయ్య, కొమురయ్య,సుధాకర్, సత్తయ్య, జంగయ్య, అమిత్, సహదేవ,సిద్ధు, మహేందర్ తదితరులు పాల్గోన్నారు.

## ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్..



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్) డిసెంబర్ 23:** ఖమ్మం ప్రజా సంకల్పం ఖమ్మం నగరంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు ఏఐసీసీ కార్యదర్శి పి.విశ్వనాథన్ గారిని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి,శాలువా తో సత్కరించారు..ఈ సందర్భంగా వారితో పాటు ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంపటి వెంకన్న కేసిరెడ్డి సురేష్ రెడ్డి, భద్రా చారీ తదితరులు పాల్గొన్నారు